క్లుప్తంగా

నేడు ఆత్మకూర్‌కు మంత్రి వాకిటి శ్రీహరి

ఆత్మకూర్: రాష్ట్ర క్రీడలు, యువజన, పశుసంవర్ధకశాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శనివారం ఆత్మకూర్‌లో పర్యటించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తులసిరాజ్, పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనులు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక నిమిత్తం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నేడు ఉదయం 10గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పలువురు నాయకులు హాజరవుతున్నట్లు వివరించారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీ, మాజీసర్పంచ్, సమావేశానికి హాజరు కావాలని కోరారు.

బాధితుడికి ఎల్వోసీ అందజేత



వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన బుడగజంగం దీపిక అనారోగ్యానికి గురికావడంతో సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ఎల్వోసీని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా రూ. 1.50లక్షల ఎల్‌ఓసీ కాపీని శుక్రవారం వనపర్తిలో వారి నివాసంలో ఎమ్మెల్యే లబ్ధిదారుడిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం అందజేత



పాన్‌గల్: మండలంలోని రేమద్దుల ప్రాథమిక పాఠశాలకు గ్రామ వాసి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, పారిశ్రామిక వేత్త ఫీట్లకతాల్ రూ.50వేల విరాళాన్ని శుక్రవారం ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేసిన దాతకు ఉపాధ్యాయబృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

పీపీఎల్ విజేత రాజులెవెన్ జట్టు



పాన్‌గల్: మండలకేంద్రంలో విజయదశమి సందర్భంగా నిర్వహించిన పాన్‌గల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌లో రాజు లెవెన్‌జట్టు విజేతగా, ఫ్రెండ్స్ లెవెన్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపు జట్టుకు శుక్రవారం నిర్వాహకులు బహుమతులు అందజేశారు. గ్రామానికి చెందిన సత్తూరి నరేందర్‌గౌడ్ రూ.10వేలు నగదు, రన్నర్ జట్టుకు కొత్త బలవర్ధన్‌రెడ్డి రూ.5వేలతో పాటు షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు శివ, చరణ్, ప్రవీణ్‌కుమార్, తులసి పాల్గొన్నారు.

గ్రూప్-1 విజేతకు సన్మానం

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన మండ్ల కవిత గ్రూప్-1 ఫలితాల్లో ఉత్తమర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. గురువారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మండ్ల కవితను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో తోకల బాల్‌రెడ్డి, పర్వతాలు, దాసుబాలస్వామి, వాడలరాము, టప్పరాజయ్య, అంకూరిరాము ఉన్నారు.

విద్యార్థినికి అభినందన

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్ల గ్రామానికి చెందిన బచ్చలకూర అరుంధతి ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో శుక్రవారం కొల్లాపూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నలుపోతుల నిరంజన్, కల్వకోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దండోరా నాయకులు, కుడికిల్ల గ్రామ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

'గిరిజనేతరులకు రిజర్వేషన్లు వద్దు'

కొల్లాపూర్ రూరల్: ఏజెన్సీలో ఉన్న గిరిజనేతరులకు రిజర్వేషన్లు ఆపాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ముక్కిడిగుండంలో గిరిజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదోషెడ్యూల్ భూ భాగంలో ఉన్న ఏ జెన్సీ ప్రాంతలో వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీ స్థానాలలో గిరిజనేతరులకు అవకాశం ఇవ్వకూడదన్నారు.



ఖిల్లాఘనపురంలో రావణాసుర ప్రతిమను దహనం చేస్తున్న గ్రామస్తులు



పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లిలో నృత్యాలతో చిన్నారులు

ఆనందోత్సాహాల దసరా



వీపనగండ్లలో శమి వృక్షానికి పూజలు...



ఖిల్లాఘనపురం: మామిడిమాడ గ్రామంలో అమ్మవారి విగ్రహంతో ఊరేగింపు



ఖిల్లాఘనపురంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో..



గోపాల్‌పేటలో స్వామివారిని పల్లకీ ఊరేగింపు

సాక్షి నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు గురువారం జిల్లా వ్యాప్తంగా దసరా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో శమి వృక్షాన్ని ఏర్పాటు చేసి పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. అనంతరం రావణాసుర ప్రతిమను దహనం చేశారు.

- ఖిల్లాఘనపురం పాటు ఆయా గ్రామాల్లో దసరా సంబరాలు అంబరాన్నింటాయి. శమిచెట్టు దగ్గరకు వెళ్లిపూజలు నిర్వహించారు. రావణాసురుడి ప్రతిమ తయారుచేసి టపాసులతో దహనం చేశారు.
- పాన్‌గల్: దసరాపండుగను ప్రజలు ఘనపంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో వెంకటేష్‌నాయుడు, రవికుమార్, రాముయాదవ్, బ్రహ్మయ్య, హైమావతి, భాస్కర్‌యాదవ్, జయరాములుసాగర్ పాల్గొన్నారు.
- ఆత్మకూర్: పట్టణంలో గురువారం స్థానిక జాతర మైదానంలో పరమేశ్వరస్వామి జాతర కమిటీ ఆధ్వర్యంలో శమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ రహ్మతుల్లా పాల్గొన్నారు. రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ సమితి చైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి సాయిబాబ ఆలయంలో పూజలు నిర్వహించారు.
- గోపాల్‌పేట: మండలంలో గురువారం దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. కోదండరామస్వామి ఆలయంలో పూజలు చేసి అనంతరం దిగదీర్పతి వరకు పల్లకీలో స్వామివారిని ఊరేగించారు. శమి చెట్టుకు ప్రత్యేకపూజలు చేశారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో, పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు చేశారు. చెన్నకేశవస్వామి ఆలయంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఆటపాటలతో చెరువులో నిమజ్జనం కోసం తరలించారు.
- అమరచింత: అన్ని గ్రామాల్లో ప్రజలు దసరా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించి సాయంత్రం శమి వృక్షానికి పూజలు చేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వేడుకల్లో చండీగఢ్, పంజాబ్ రాష్ట్రల బీజేపీ కార్యనిర్వాహక కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.
- వనపర్తి రూరల్: వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలంలోని ఆయా గ్రామాల్లో విజయదశమి ఘనంగా జరుపుకొన్నారు. శమి వృక్షానికి పూజలు చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిట్యాల శివాలాయంలో అమ్మవారి విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో మాలలు ధరించిన భక్తులు నడిచి భక్తిని చాటుకున్నారు.
- వీపనగండ్ల: మండలంలో ఘనంగా దసరా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. బస్టాండ్ ఆవరణలో పురవీధుల గుండా అమ్మవారిని ఊరేంగించి సమీప చెరువులో నిమజ్జనం చేశారు.



ఖిల్లాఘనపురంలో ఆంజనేయస్వామి పల్లకీసేవ



ఆత్మకూర్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీతమ్మ



ఆత్మకూర్‌లో రావణాసుర చిత్రపటాన్ని దహనం చేస్తున్న నిర్వాహకులు



చిట్యాల శివాలయంలో అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు



పాన్‌గల్: మాందాపూర్‌లో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

వీపనగండ్ల : మండలంలోని గోపల్‌దిన్నె గ్రామంలో దసరా సందర్భంగా తెలంగాణ రైతుసంఘం, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యా ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీపోటీలో శ్రీరామ్ టీమ్ మొదటి బహుమతి గెలుచుకొగా వారికి రూ.3వేల నగదు, రెండో బహుమతి గెలుచుకున్న భవాని టీమ్‌కు రూ.2వేల నగదు ప్రోత్సహక బహుమతిని ఆయా సంఘాల నాయకులు అందజేశారు. కార్యాక్రమంలో గ్రామ మాజీఉపసర్పంచ్ కురుమయ్య, కాంగ్రెస్ నాయకులు గొల్ల కురుమయ్య, రైతుసంఘం నాయకులు వెంకటయ్యతోపాటు, శేఖర్ ఆంజనేయులు, రాముడు పాల్గొన్నారు.

పోరాటాలతోనే పున్నయ్య కమిషన్ ఏర్పాటు



కేవీపీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్

అమరచింత: కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనతోనే ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను ఏర్పాటు చేశారని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌ఈ శ్యాంసుందర్ అన్నారు. కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎస్సీ హౌసింగ్ బోర్డుకాలనీలో కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాల సాధనకు సంఘం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో దళితులకు దళితబంధు ద్వారా ఏడాదికి రూ.12లక్షలు అందిస్తామన్న హామీని విస్మరించారన్నారు. రాబోయే రోజుల్లో దళితుల హక్కుల కోసం ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్, లక్ష్మణ్, రవి, సుజ్ఞనం, లక్ష్మయ్య, చిట్టెమ్మ, ప్రవీణ పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



పోటీలను ప్రారంభిస్తున్న సీఐ కేతూరి నర్సింహ

పాన్‌గల్: క్రీడాకారులు గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలని సీఐ కేతూరి నర్సింహ, హైకోర్టు అడ్వకేట్ రవికుమార్, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ అన్వేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేతేపల్లి గ్రామంలో నాయకులు ఆర్థిక తోడ్పాటుతో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు. పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి 14 టీంలు పాల్గొన్నాయి. విజేతలుగా నిలిచిన జట్లకు ప్రథమ బహుమతి రూ.20 వేలను అన్వేష్, కరెంటు రామకృష్ణ, ద్వితీయ బహుమతి రూ.10వేలను మీనిగ శంకర్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు గోపిగౌడ్, సత్యనారాయణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మురుగుమయం



ఎర్రగట్టు తండాలో మురుగుతో నిండిన రహదారి

వనపర్తి రూరల్: రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని కాశీంనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎర్రగట్టుతాండా దారి మురుగు నీటితో నిండిపోయింది. బురదమయంగా మారి ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామప్రజలు పలు మార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోయారు. దీంతో దోమలు ప్రబలి అంటురోగాల బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేయించాలని వారు కోరారు.

పార్క్‌లో పచ్చదనం కరువు



అమరచింత నాల్గోవార్డులోని జైభీం పార్కు

అమరచింత: మున్సిపాలిటీలోని నాల్గోవార్డులో ఏర్పాటు చేసిన పట్టణ ప్ర కృతివనం-జైభీం పార్కును మూడేళ్ల కిందట ప్రారంభించారు. ప్రస్తుతం పార్కులో పిచ్చి మొక్కలు, గడ్డిమొక్కలు, మురుగు నిల్వఉండటంతో దుర్గంధం వెదజల్లే విధంగా తయారైంది. వార్డు ప్రజలకు ఉపయోగపడే విధంగా పూల, పండ్ల మొక్కలు, ఉయ్యాలతో ఉండాల్సిన పార్కులో ఎలాంటి సదుపాయలను కల్పించలేక పోవడంతో ప్రస్తుతం ఇలా తయారైంది. ఎవరైన ఇతర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వీటిని చూసి ఇది పార్కెనా అంటూ గుసగుసలాడుతున్నారు.

జాతిపితకు ఘన నివాళి



ఆత్మకూర్ ప్రధాన చౌరస్తా వద్ద గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



ఆత్మకూర్ ఎంపీడీఓ కార్యాలయంలో...

సాక్షి, నెట్‌వర్క్: ● ఆత్మకూర్: మహాత్మాగాంధీ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్‌లోని బాపూజీ విగ్రహానికి మార్కెట్‌కమిటీ, కాంగ్రెస్ నాయకులు, మున్సిపాలిటీ ఉద్యోగులు, ఆర్యవైశ్య సంఘం, వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. మార్కెట్‌చైర్మన్ రహ్మతుల్లా, తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ శ్రీపాద్, సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్, విండో అధ్యక్షుడు గాడిక్రిష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘాలు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు వేర్వేరుగా వారి కార్యాలయాలవద్ద జాతిపితకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

- ఖిల్లాఘనపురం: మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా దగ్గర కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో బాపూ చిత్రపటానికి పూలమాల వేశారు. మండల బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతిని నిర్వహించారు. మండలంలోని అప్పారెడ్డిపల్లిలో మాజీసర్పంచు అనుమోని కృష్ణవేణి ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు.
- వనపర్తి రూరల్: వనపర్తి,పెబ్బేరు, శ్రీరంగాపురం మండలంలోని గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలో గురువారం గాంధీ జయంతిని ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురం తెలంగాణ చౌరస్తాలో గాంధీ జయంతిలో పాల్గొన్న నాయకులు



ఖిల్లాఘనపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూర్‌లో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ రహ్మతుల్లా, కాంగ్రెస్ నాయకులు



సూగూరులో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కల్వరాలలో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు